క్లుప్తంగా

వినియోగదారుల హక్కులపై అవగాహన



హన్మకొండ చౌరస్తా: అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండ లష్కర్ బజార్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వినియోగదారుల హక్కుల చట్టంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వినియోగదారుల రక్షణ చట్టం –2019ను సొసైటీ చైర్‌పర్సన్ డాక్టర్ అనితారెడ్డి వివరించారు. వినియోగదారుల సేవల్లో ఇబ్బందులు ఎదురైతే 91773 62072 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. స్కూల్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



న్యూశాయంపేట: హనుమకొండ వడ్డెపల్లి ఫిల్టర్‌బెడ్ వద్దగల అన్సారీ హైస్కూల్ విద్యార్థులు గురువారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు 50వరకు ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. కాగా, వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు వచ్చి ఎగ్జిబిట్లను పరిశీలించారు. స్కూల్ చైర్మన్ అబ్దుల్ హన్నన్, సెక్రటరీ ముజాయిద్ ఇర్ఫాన్, ప్రిన్సిపాల్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

చీఫ్‌విప్ ఆర్థిక సాయం



కాజీపేట: సోమిడిలో గుండెపోటుతో ఇటీవల మృతి చెందిన వేల్పుల సరోజన కుటుంబ సభ్యులను పశ్చిమ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.25 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పి.శివకుమార్, సుంచు కృష్ణ, కాటపురం రాజు, సుంచు రఘురాం, సుంచు అశోక్, కుమ్మరి రాజేందర్, రామస్వామి, రాజ్‌కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి నుంచి రాకపోకలు



ఖిలా వరంగల్: వరంగల్ అండర్‌బ్రిడ్జి కింది నుంచి ఎట్టకేలకు రాకపోకలు తిరిగి ప్రారంభయ్యాయి. రైల్వే 3వ ప్లాట్ ఫారం నిర్మాణంలో భాగంగా రెండు నెలలగా మూసివేసిన వరంగల్ అండర్ బ్రిడ్జి దారిలో గురువారం నుంచి రాకపోకలకు అనుమతించారు. దాంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

గురుకులాల్లో నాణ్యమైన విద్య

న్యూశాయంపేట: కార్పొరేట్ స్థాయిలో సకల సౌకర్యాలతో విద్యనందిస్తున్న మైనార్టీ గురుకులాల్లో నాణ్యమైన విద్య అందుతోందని వరంగల్ శంభునిపేటలోని వరంగల్ బాలికలు –2 గురుకులం ప్రిన్సిపాల్ పి.మాధవి తెలిపారు. ఈమేరకు గురుకులంలో విద్యార్థుల తల్లిదండ్రులతో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గురుకులంలో కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించారు. కాగా, ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా విద్యార్థులతో కలిసి ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు గాలిపటాలు ఎగురవేశారు.

పాఠశాలలో సమావేశం

వరంగల్ చౌరస్తా: వరంగల్ కృష్ణాకాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గంప అశోక్‌కుమార్ అధ్యక్షతన పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా విద్య, భవనాల మరమ్మతులు, తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. స్థానిక కార్పొరేటర్ చింతకుల అనిల్ మాట్లాడుతూ మన బస్తీ – మన బడిలో భాగంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ బండ్ల సురేందర్, వైస్ చైర్మన్ వన్నాల సుమలత, సభ్యులు భోగ నాగరాజు, విజేత చావారియా, గుళ్లపల్లి స్వర్ణలత, ఉపాధ్యాయులు నిమ్మ భవాని, కుందూరు సందీప్‌కుమార్, కరుణ పాల్గొన్నారు.

పేదలకు పట్టాలు ఇవ్వాలి

హసన్‌పర్తి: ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. హసన్‌పర్తిలో సీపీఎం మండల కమిటీ సమావేశం గురువారం జరిగింది. సీపీఎం నాయకుడు పుల్లా అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చక్రపాణి మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి, మండల కార్యదర్శి గుమ్మడి రాములు, నాయకులు సుచందర్, సతీష్, పెండ్యాల రవి, రజిత, పద్మ, దేవరకొండ రమేష్ పాల్గొన్నారు.

స్వామి వివేకానందుడికి నివాళి

వివేకానందకు నివాళులర్పిస్తున్న వీసీ రమేష్, తదితరులు



హనుమకొండలోని రెడ్‌క్రాస్‌లో..



హసన్‌పర్తి: మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్



దేశకీర్తిని ప్రపంచానికి చాటిన గొప్పవ్యక్తి స్వామి వివేకానంద అని పలువురు కొనియాడారు. నగరవ్యాప్తంగా వివేకానంద జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



ర్యాలీ నిర్వహిస్తున్న ఏవీవీ కళాశాల విద్యార్థులు



నివాళులర్పిస్తున్న కాజీపేట రైల్వే నాయకులు



మాట్లాడుతున్న వరంగల్ ఏసీపీ గిరికుమార్



నక్కలగుట్టలోని వివేకానంద స్కూల్‌లో వివేకానందుడి వేషధారణలో విద్యార్థులు



బాలసముద్రంలోని గురుకుల్ స్కూల్‌లో..

సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం





సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, బండా ప్రకాశ్

మహబూబాబాద్‌లో పర్యటన సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నేతలు గురువారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, బండా ప్రకాశ్ పుష్పగుచ్ఛం అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్

అలిశెట్టి ప్రభాకర్‌కు కవుల జోహార్లు



అలిశెట్టికి జోహార్లు అర్పిస్తున్న కవులు

హన్మకొండ కల్చరల్: కవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకుని హనుమకొండలో వరంగల్ సాహిత్య సంఘాల సమాఖ్య (అరసం, విరసం, తెరసం, వరసం) ఆధ్వర్యంలో వరసం అధ్యక్షుడు నల్లెల్ల రాజయ్య అధ్యక్షతన గురువారం జరిగిన కార్యక్రమంలో కవులు పాల్గొని అలిశెట్టి ప్రభాకర్‌కు జోహార్లు అర్పించారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ బాధితుల పక్షాన అక్షరాలను సాయుధం చేసిన వ్యక్తి అలిశెట్టి ప్రభాకర్ అని, కష్టజీవుల కోసమే కవిత్వం రాశారని గుర్తుచేశారు. సమావేశంలో పాల్గొన్న కవులు అలిశెట్టి కవితలను చదివి వినిపించారు. కార్యక్రమంలో అరసం ముఖ్యసలహాదారు మార్క శంకర్, కొడం కుమారస్వామి, శంకర్ నారాయణ, జనార్దన్, దేవరగట్టు శ్రీనివాస్, దామెర రవీందర్, సతీష్ పాల్గొన్నారు.

విద్యుత్ ఏసీడీ చార్జీలు రద్దు చేయాలి



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు

హన్మకొండ: టీఎస్ ఎన్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులపై మోపిన ఏసీడీ చార్జీలను వెంటనే రద్దు చేయాలని సీపీఎం హనుమకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. వినియోగదారులపై ఏసీడీ భారం మోపడాన్ని నిరసిస్తూ హనుమకొండ నక్కలగుట్టలోని టీఎస్ ఎన్పీడీసీఎల్ హనుమకొండ సర్కిల్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ ఏసీడీ చార్జీలు ఇంటి యజమానులు, అద్దెదారుల మధ్య కొట్లాట పెట్టిస్తున్నాయని వివరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య, మంద సంపత్, ధరావత్, భానునాయక్, మండల నాయకులు తొట్టె మల్లేశం, రాజేందర్, యాకయ్య, కిశోర్, వెంకట్, కుమారస్వామి పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు

కేయూ క్యాంపస్: సీఎం కేసీఆర్ మహబూబాబాద్ పర్యటన నేపథ్యంలో పలువురు కేయూ విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి కేయూ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో కేయూ జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు, ఏబీవీపీ కేయూ ఇన్‌చార్జ్ నిమ్మల రాజేష్, బీఎస్‌ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్, కేయూ అధ్యక్షుడు కళ్లెపెల్లి ప్రశాంత్, ఏబీఎస్‌ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ ఉన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

కేయూ క్యాంపస్: విద్యార్థి సంఘాల నాయకుల అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎస్‌ఎఫ్‌ఐ, బీఎస్‌ఎఫ్, ఏబీఎస్‌ఎఫ్, బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కేయూ మొదటిగేట్ వద్ద సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను గురువారం దహనం చేశారు. సీఎం మహబూబాబాద్ పర్యటన సందర్భంగా బుధవారం రాత్రి హాస్టళ్లలోకి పోలీసులు చొరబడి కేయూ విద్యార్థి సంఘాల నాయకులను అప్రజాస్వామికంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ దిష్టి బొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మంద నరేష్, మనోహర్, శ్రీకాంత్, కొమ్ము రాజు, ప్రశాంత్, ఈర్ల తరుణ్, నరేంద్ర, గణేష్, సురేందర్, రవీందర్ పాల్గొన్నారు.

విశ్వ మానవ శాంతికి కృషి చేయాలి



బహుమతులు ప్రదానం చేసిన అతిథులు

కాజీపేట రూరల్: విశ్వమానవ శాంతి కోసం తామంతా కృషి చేయాలని ప్రపంచ శాంతి పండుగ సొసైటీ స్థాపకుడు ఎండి.సిరాజుద్దీన్ సూచించారు. కాజీపేట దర్గా ప్రభుత్వ పాఠశాలలో వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఇంటర్నేషనల్ హెడ్‌క్వార్టర్ వరంగల్ ఆధ్వర్యంలో 'ప్రపంచ శాంతి కోసం విద్యార్థుల బాధ్యత' అనే అంశంపై గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిరాజుద్దీన్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులు సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దర్గాకు చెందిన ప్రముఖ కవి శనిగరపు రాజమోహన్ పాఠశాల కమిటీ చైర్మన్ తాళ్ల రమేష్, ఉపాధ్యాయులు టి.సంతోష్‌కుమారి, కె.రవీందర్, బి.సతీష్‌పాల్, బి.సునీత, కె.శ్రీనివాసులు, ఎ.మహేష్, ఎస్‌పి.అంబప్రసాద్, వరలక్ష్మి పాల్గొన్నారు.

సైన్స్‌ఫెయిర్ విజేతలు, గైడ్‌లకు సన్మానం



విద్యార్థి, గైడ్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ గోపి

కరీమాబాద్: నిర్మల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచి త్వరలో కేరళలో జరుగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు, వారి గైడ్‌లను వరంగల్ కలెక్టర్ గోపి గురువారం సన్మానించారు. ఎస్‌ఎస్‌ఆర్ పాఠశాల విద్యార్థి సూర గణేష్, గైడ్ టీచర్ రవీంద్ర, వర్ధన్నపేట అల్ఫోర్స్ విద్యార్థిని శ్రీపాద, గైడ్ రంజిత్, నెక్కొండ హైస్కూల్ విద్యార్థినులు స్రవంతి, బిందులతోపాటు గైడ్ బండారి రమేష్, లింగాపురం హైస్కూల్ విద్యార్థిని దీపిక, గైడ్ టీచర్ పరమేశ్వర్‌ను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు శ్రీవత్స, అశ్విని తానాజీ వాకాడే, డీఈఓ వాసంతి, డీఆర్డీఓ సంపత్‌రావు, డీఎస్‌ఓ డాక్టర్ కట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ విద్యానగర్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 1976 – 77వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఒకచోటుకు చేరి నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని మురిసిపోయారు. పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గురువులను సన్మానించారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

నగర వ్యాప్తంగా ముందస్తుగా సంక్రాంతి వేడుకలను గురువారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, పలు ప్రాంతాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అలాగే, భోగిమంటలు వేసి సందడి చేశారు. హరిదాసుల వేషధారణలో విద్యార్థులు అలరించారు.

– సాక్షి నెట్‌వర్క్



బన్ను స్పెషల్ స్కూల్‌లో భోగి మంట వేస్తున్న హనుమకొండ జిల్లా సంక్షేమాధికారి సబిత



బహుమతులు అందిస్తున్న చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్



వరంగల్ కృష్ణాకాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో..



ఎల్‌బీనగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో..



తాళ్ల పద్మావతి పాఠశాలలో హరిదాసుల వేషధారణలో..



పబ్లిక్‌గార్డెన్‌లో వాకర్స్ సంఘం సభ్యులు



కాజీపేట ప్రశాంత్‌నగర్ ఉన్నత పాఠశాలలో..



శంభునిపేటలోని రెనాల్డ్ (శ్రీచైతన్య) స్కూల్‌లో..



న్యూకౌటిల్య హైస్కూల్‌లో..



సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్‌లో..



మడికొండలోని మాస్టర్జీ హైస్కూల్‌లో..



హసన్‌పర్తి: బహుమతులు అందుకున్న మహిళలు



హనుమకొండ కనకదుర్గ కాలనీలో..

సంక్షిప్తంగా

యూత్ కాంగ్రెస్ నేతల అరెస్ట్

ఖిలా వరంగల్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ నేతలను గురువారం ఉదయాన్నే వరంగల్ మిల్స్ కాలనీ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు.

సమష్టి కృషి ఫలితమే వాగ్దేవికి న్యాక్ 'ఏ'ప్లస్

మామునూరు: అధ్యాపకులు, సిబ్బంది సమష్టి కృషి ఫలితంగానే వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ 'ఏ'ప్లస్ గ్రేడ్ గుర్తింపు వచ్చిందని వాగ్దేవి విద్యాసంస్థల అధినేతలు చందుపట్ల దేవేందర్‌రెడ్డి, సత్యపాల్ రెడ్డి అన్నారు. ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలను బెంగుళూరు చెందిన నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) అధికారులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో న్యాక్ బృందం విస్తృతంగా తనిఖీలు నిర్వహించింది. సంతృప్తి చెందిన న్యాక్ అధికారులు.. వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలకు జిల్లాలోనే మొదటిసారిగా ఏప్లస్ జారీ చేశారు.

సీఐటీయూ జెండా ఆవిష్కరణ

కాజీపేట: కాజీపేట చౌరస్తాలో సీఐటీయు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ గురువారం జెండాను ఎగురవేసి కార్మికులతో కలిసి అమరులకు నివాళులు అర్పించారు. ఈనెల 17నుంచి బెంగుళూర్‌లో జరగనున్న సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని రమేష్ కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి తొట్టె మల్లేశం, ఓరుగంటి సాంబయ్య, రవీందర్, ఇల్లందుల రవీందర్, బాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్ మైనార్టీలకు కేటాయించాలి



వరంగల్: వచ్చే ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్‌ను ముస్లిం మైనార్టీలకు కేటాయించాలని టీపీసీసీ కార్యదర్శి, మైనార్టీ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అయూబ్ కోరారు. ఈమేరకు టీపీసీసీ రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌ఠాక్రేను హైదరాబాద్ గాంధీభవన్‌లో కలిసి కోరారు.

మాణిక్‌ఠాక్రేను కలిసిన నమిండ్ల

హసన్‌పర్తి: తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన మాణిక్ ఠాక్రేను వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ గాంధీ భవన్‌లో గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

కేయూ క్యాంపస్: ఐక్యత కోసం ఆటలు.. దేశ ప్రగతికి బాటలు అనే నినాదంతో సమ్మయ్య స్మారక విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 12, 13 తేదీల్లో క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు వీరన్న, నాయకులు పెద్ద వెంకటయ్య, రాంబాబు, రాజు, రాజేష్, కొమురెల్లి, కుమార్, లక్ష్మణ్, పవన్, వినోద్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా సారంగపాణి

కాజీపేట: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా కాజీపేట పట్టణానికి చెందిన రామంచ సారంపాణి గురువారం నియమితులయ్యారు. ఈమేరకు నియామక ఉత్తర్వులను సారంగపాణికి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎస్.రమేష్ మాదిగ కాజీపేటలో గురువారం అందజేశారు.

వారాల సంఘం యూత్ ఉపాధ్యక్షుడిగా సాయి

హసన్‌పర్తి: వారాల సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా 66వ డివిజన్ హసన్‌పర్తికి చెందిన కందుకూరి సాయిచంద్ నియమితులయ్యారు. ఈమేరకు యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ ప్రకటించారు. కాగా, తన నియామకానికి సహకరించిన నాయకులకు సాయికృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతున్న విద్యార్థి మృతి

హసన్‌పర్తి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థి ఎంజీఎం ఆస్పత్రిలో గురువారం మృతి చెందాడు. నగరంలోని మడికొండకు చెందిన దువ్వ ముఖేష్‌కుమార్(26) డిప్లమా అభ్యసిస్తున్నాడు. ఈనెల 6న తన స్నేహితులతో కలిసి కారులో కరీంనగర్‌కు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అన్నాసాగరం వద్దకు చేరుకోగానే ఎదురుగా వచ్చిన గేదెను కారు ఢీకొంది. ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముఖేష్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. ఈక్రమంలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి తండ్రి రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసున్నట్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ తెలిపారు.

డబ్బులు ఇవ్వడం లేదని దాడి

హసన్‌పర్తి: అడిగినంత డబ్బులు ఇవ్వడం లేదని గంగిరెద్దులు ఆడించేవారు దాడికి పాల్పడిన సంఘటన హసన్‌పర్తి మండల కేంద్రంలో గురువారం జరిగింది. హసన్‌పర్తికి చెందిన నన్నంశెట్టి మొండయ్య భార్య పద్మ వర్ధంతి గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఉదయమే గంగిరెద్దుల వాళ్లు బాధితుల ఇంటి ముందుకు వచ్చి డప్పువాయిస్తూ ఇబ్బందులకు గురిచేశారు. డబ్బులు ఇచ్చే వరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదని పట్టుబట్టారు. ఈక్రమంలో ఇరువురి మధ్య మాటామాట పెరిగింది. ఆగ్రహానికి గురైన గంగిరెద్దుల గ్యాంగ్.. బాధిత కుటుంబ సభ్యులపై దాడికి దిగగా, పలువురికి గాయాలయ్యాయి.

చోరీకి యత్నించిన ఇద్దరిపై కేసు

కాజీపేట: కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చైతన్యపురి కాలనీలో పాన్‌డబ్బాను పగులగొట్టి చోరీకి యత్నించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. ఇన్‌స్పెక్టర్ కథనం ప్రకారం వడ్డెపల్లికి చెందిన జక్కి వెంకన్న అనే వ్యక్తి ప్రధాన రహదారిపై పాన్ డబ్బాతో పాటు టీ స్టాల్ పెట్టుకున్నాడు. ఆ డబ్బా పక్కనే బెడ్ షీట్లను అమ్ముకునే షతాన్, విక్రమ్ కలిసి తాళం పగులగొట్టి దొంగతనానికి యత్నించారు. ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

బాలికను వేధిస్తున్న యువకుడి అరెస్ట్

వరంగల్ రూరల్: వరంగల్ ఏనుమాముల పోలీస్‌స్టేషన్ పరిధి సుందరయ్యనగర్‌కు చెందిన ఇంటర్ చదువుతున్న బాలికను ప్రేమ, పెళ్లి పేరుతో అదే ప్రాంతానికి చెందిన షేక్ ఫరీద్ వేధింపులకు గురిచేస్తున్నాడు. ఈ మేరకు బాధితురాలు గురువారం ఏనుమాముల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో షేక్ ఫరీద్‌పై పోక్సో కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్సై పోగుల శ్రీకాంత్ తెలిపారు.

సహకార ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

హన్మకొండ అర్బన్: సహకార ఉద్యోగుల సంఘం నూతన డైరీని హనుమకొండ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు కలెక్టరేట్‌లో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నమనేని జగన్మోహన్‌రావు, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కోఆపరేటివ్ అధికారి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మామునూరు: మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్ ప్రాంగణంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిష్కరించారు.

పిల్లల్లోని కళలను వెలికి తీయాలి



మాట్లాడుతున్న శైలేంద్రకుమార్

కరీమాబాద్: పిల్లల్లోని కళలను వెలికితీసి, వారిని మరింతగా ప్రోత్సహించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శైలేంద్రకుమార్ సూచించారు. సంక్రాంతి సందర్భంగా కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో 'బడిలో బాలల రంగస్థలం' అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులనే విషయాన్ని మరిచిపోవద్దని గుర్తుచేశారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు దాసారపు అనిల్, దుర్గయ్య, జీవన్, ప్రవీణ్, జానీ, లావణ్య, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.